

మానవ సంబంధాలను ఏకం చేసేది

రాఖీ పౌర్ణమి



కలెక్టర్ కుమార్ దీపక్‌కు రాఖీ కడుతున్న విద్యార్థినులు

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా రాఖీ పౌర్ణమిని ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. అక్కా చెల్లెళ్లు అన్నదమ్ములకు రాఖీలు కట్టారు. స్వీట్లు తినిపించారు. కుల మతాలకు అతీతంగా రక్షా బంధన్ వేడుకలు జరిగాయి. మానవ సంబంధాలను ఏకం చేసే గొప్ప పండగ రాఖీ పౌర్ణమి అని విశ్వనాథ ఆలయప్రధాన అర్చకులు నరహరి శర్మ పేర్కొన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో కలెక్టర్ కుమార్ దీపక్‌కు విద్యార్థినులు రాఖీలు కట్టారు.

దృశ్యాలు..7వ పేజీలో

పాతదైనా.. పర్లేదు

సెకండ్ హ్యాండ్ కార్ల కొనుగోళ్లపై వినియోగదారుల ఆసక్తి

మధ్యతరగతి వాళ్లకు అందుబాటు ధరల్లో..

వెబ్‌సైట్లు, కన్సల్టెన్సీలలో పలు రకాల కార్లు లభ్యం..



కన్సల్టెన్సీ వద్ద అమ్మకానికి ఉన్న సెకండ్‌హ్యాండ్ కార్లు

7 ఆదివారం ప్రత్యేకం..

క్విట్ ఇండియా ఉద్యమంతోనే స్వాతంత్ర్యం సిద్ధించింది



జెండాలు ఎగురవేసిన పట్టణ కాంగ్రెస్ నాయకులు

మంచిర్యాలక్రైం, ఆగస్టు9 (ఆంధ్రజ్యోతి): క్విట్ ఇండియా ఉద్యమంతోనే స్వాతంత్ర్యం సిద్ధించిందని మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి అన్నారు. క్విట్ ఇండియా దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు నివాసం వద్ద పట్టణ అధ్యక్షుడు తూముల నరేశ్ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమాన్ని బ్రిటీష్ పాలకులను దేశం నుంచి తరిమికొట్టాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ప్రారంభించారన్నారు ఈ ఉద్యమాన్ని మహాత్మగాంధీ, సర్దార్ వల్లభాబాయ్‌పటేల్, మౌలానా ఆజాద్, జవహర్‌లాల్ నేహ్రూ నాయకత్వం వహించారన్నారు. నాడు బ్రిటీషు పాలన లాగే నేడు బీజేపీ ప్రభుత్వం నిరంకుశ పాలన సాగిస్తోందన్నారు. బీజేపీ మత విద్వేశాలను సృష్టించి దేశంలో అశాంతిని నెలకొల్పుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీఛైర్‌పర్సన్ సురిమిల్ల వేణు, సల్ల మహేశ్, నాయకులు ఆరీఫ్, రామగిరి భానేష్, పాల్గొన్నారు.

వైభవంగా గిరిప్రదక్షిణ



గిరి ప్రదక్షణలు చేస్తున్న భక్తులు, కమిటీ సభ్యులు

లక్షెట్టిపేట, ఆగస్టు 9(ఆంధ్రజ్యోతి): రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకుని లక్షెట్టిపేట పట్టణంలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర నరసింహ స్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పౌర్ణమి పురస్కరించుకుని ఆలయం గుట్ట చుట్టూ భక్తులు, కమిటీ సభ్యులు వేదపండితుల సమక్షంలో గిరి ప్రదక్షణలు చేసారు. గిరి ప్రదక్షణల అనంతరం ఆలయ పురోహితులు కొత్తపల్లి బరద్వాజ్ శర్మ, రాజేంద్ర శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ భక్త బృదంతో పాటు సత్యసాయి సేవా సమితి సభ్యులు భజనా కార్యక్రమాలు చేపట్టారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని సదుపాయాలు కల్పించారు. ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు మహిళలు పాల్గొన్నారు.

గూడెంలో భక్తుల ప్రత్యేక పూజలు

దండేపల్లి ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): శ్రావణ పౌర్ణమి సందర్భంగా గూడెం శ్రీసత్యనారాయణస్వామి దేవాలయంలో పౌర్ణమి జాతర వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా వేలాది మంది భక్తులు గూడెం సత్యనారాయణ స్వామి ఆలయానికి తరలివచ్చి శ్రావణ పూజలతో భక్తిభావాన్ని చాటుకోని సత్యదేవుడిని దర్శించుకున్నారు. రాఖీ పౌర్ణమి కావడంతో ఆయలనాకి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ముందుగా గోదావరినదిలో పుణ్యస్నానం ఆచరించి గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేసి శ్రావణ పూజలు నిర్వహించారు. పలు దేవాయాలలో స్వాములను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. వందలాది మంది భక్తులు కుటుంబసమేతంగా భక్తిశ్రద్ధలతో స్వామి వారి సామూహిక వ్రతం చేసుకున్నారు.

ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేసి అన్నదానం నిర్వహించినట్లు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు.

మందమర్రిలో నేడు మంత్రి పర్యటన

మందమర్రిటౌన్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి):రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి ఆదివారం మందమర్రిలో పర్యటించనున్నారు. స్థానిక బీ1 క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నారు. పులిమడుగు గ్రామంలో ఓ కార్యకర్త నిశ్చితార్థానికి హాజరు కానున్నారు. ఎంఎస్‌ఆర్ గార్డెన్‌లో జరిగే కార్యకర్త వివాహానికి హాజరు కానున్నారు. మంత్రి పర్యటన సందర్భంగా నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

వానరానికి అంత్యక్రియలు

తాండూర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : ప్ర మాదవశాత్తూ మృతిచెందిన వానరానికి శనివారం తాండూర్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. శనివారం తాండూర్‌లో వానరం చెట్టు పై నుంచి పడి మృతి చెందింది. గమనించిన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పులగం తిరు పతి, అంత్యక్రియలు నిర్వహించారు. నాయకులు రాజన్న, శ్రీనివాస్, మల్లేష్, పోచన్న, రంగారావు ఉన్నారు.

ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటీస్‌షిప్ మేళా

జన్నారం, ఆగస్టు9 (ఆంధ్రజ్యోతి): జన్నారం మండలంలోని ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 11న సోమవారం ప్రధాన మంత్రి జాతీయ అప్రెంటీస్‌షిప్ మేళాను నిర్వహిస్తున్నామని ఐటీఐ ప్రిన్సిపాల్ బండి రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐ పాసైన విద్యార్థులం దరూ అవకాశాన్ని వినియోగించు కోవాలని కోరారు. ఈ మేళాలో మెగా సర్వోడ్రైన్, జాన్‌డియర్, ఇసిక సొల్యూ షన్స్ లాంటి పలు కంపెనీలు హాజర వుతాయని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9505674905 సంప్రదిం చాలని కోరారు.

కేసులతోనే సరి పెడతారా..?



రైతుబీమా పక్కదారి!
వయసు రీత్యా అర్హత లేకపోయినా బీమా
మంచిర్యాల జిల్లాలో వెలుగుచూసిన అక్రమం
ఇద్దరు రైతుల పేరుతో బీమా సొమ్ము కాజేత
అప్పటికే ఆసరా పింఛన్ పొందిన రైతులు
50 వేలే చెల్లింపు
మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం కొర్విచెల్మకు చెందిన గోపతి రాజయ్య పింఛను పొందిన పత్రం
గోపతి రాజయ్య పుట్టిన తేదీ కాపీన ఆధార్

ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనం

"రైతుబీమా" నగదు రికవరీ ఊసేది

- నోటీసులు జారీ చేసి మిన్నకున్న అధికారులు
- ఆ పై చర్యలు తీసుకోవడంలో జాప్యం
- ఏళ్ల తరబడి సాగదీత

మంచిర్యాల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): అర్హత లేకపోయినా అక్రమార్కులకు రైతుబీమా పథకం కింద లబ్ది చేకూర్చి, ప్రజా ధనాన్ని పక్కదారి పట్టించిన బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలం అవుతున్నారు. బాధ్యులపై పోలీసులు కేసులు నమోదు చేయగా, ప్రస్తుతం కోర్టులో విచారణ సైతం జరుగుతోంది. అయితే అక్రమంగా లబ్ధిపొందిన వారి నుంచి రెవెన్యూ రికవరీ యాక్టు కింద డబ్బులు తిరిగి సేకరించాల్సి ఉన్నా...సంబంధిత అధికారులు ఆ ఊసే ఎత్తడం లేదు.

రైతుల సంక్షేమం కోసం అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'రైతుబీమా' పథకంలో నెలకొన్న అవినీతి, అక్రమాలను "ఆంధ్రజ్యోతి" వెలుగులోకి తెచ్చింది. "రైతుబీమా పక్కదారి" శీర్షికన 2021జూలై 2న ఆంధ్రజ్యోతి ప్రధాన సంచికలో ప్రచురితమైన కథనంపై స్పందించిన అప్పటి కలెక్టర్ భారతీ హోళికేరి మంచిర్యాల ఆర్డీవో దాసరి వేణును విచారణాధికారిగా నియమించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో అదే రోజు దండేపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. బోగస్ పత్రాలు సృష్టించి పథకానికి దరఖాస్తు చేశారని తేలడంతో 13-07-2021న విచారణ అధికారి మండల తహసీల్దార్‌కు రెవెన్యూ రికవరీ చట్టం 1864 ప్రకారం సొమ్ము రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నాలుగేళ్లు గడుస్తున్నా సొమ్ము రికవరీకి నోచుకోవడం లేదు.



దండేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో విచారణ జరుపుతున్న అప్పటి ఆర్డీవో వేణు (ఫైల్)

అక్రమం జరిగిందిలా...

రైతుబీమా పథకంలో చేరేందుకు 18 ఏళ్ల నుంచి 59 సంవత్సరాల వయస్సుగల రైతులు అర్హులు. అయితే దండేపల్లి మండలం ముత్యంపేటకు చెందిన ఇద్దరు వ్యక్తుల పేరిట వయస్సు తగ్గించి పథకానికి దరఖాస్తు చేశారు. గ్రామానికి చెందిన గోపతి రాజయ్యకు 75 ఏళ్లు కాగా, బత్తుల రాజలింగయ్యకు 80 ఏళ్లు ఉన్నప్పటికీ బోగస్ ఆధార్ కార్డులు సృష్టించి, వయస్సు తక్కువ చూపుతూ పథకంలో లబ్ది పొందా రు. ఇదిలా ఉండగా పై ఇద్దరు వ్యక్తులు వృ ద్ధాప్య పింఛన్లు కూడా పొందుతున్నారు.

వృద్ధాప్య పింఛన్లు పొందాలంటే అప్పటి నిబంధనల ప్రకారం 59 ఏళ్లు పైబడి ఉండాలి. ఇందుకోసం ఒరిజినల్ ఆధార్‌కార్డులతో దరఖాస్తు చేసుకోగా, ఇద్దరి పేరిట పింఛన్లు మంజూరయ్యాయి. ఇలా అక్రమంగా రెండు పథకాలలో లబ్ది పొందుతున్న విషయాన్ని "ఆంధ్రజ్యోతి" వెలుగులోకి తెచ్చింది. ఈ తతంగమంతా నడిపించిన మధ్య దళారులతో కుమ్మక్కయిన అప్పటి వ్యవసాయ శాఖ అధికారులు... అర్హత లేక పోయినా పై ఇద్దరు రైతులకు రైతుబీమా పథకం వర్తింపజేశారు. రాజలింగయ్య 2019 మే 5న, రాజ య్య 2020 ఆగస్టు 28న చనిపోయారు. దీంతో బీమా సొమ్ము వారి నామినీల పేరిట చెరో రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ. 10 లక్షలు బ్యాంకు అకౌంట్లలో జమ అయింది. అయితే అక్రమంగా పొందిన బీమా సొమ్మును లబ్దిదారుల నామినీల నుంచి రికవరీ చేయాలని కలెక్టర్ పోలీసులను సైతం ఆదేశించారు.

నోటీసులకే పరిమితం...

ఆర్డీవో ఆదేశాలతో సొమ్ము రికవరీ కోసం అధికారులు బాధ్యులకు నోటీసులు జారీ చేశారు. రైతు బీమాలో అక్రమంగా సొమ్ము కాజేసిన బత్తుల రాజలింగయ్య, గోపతి రాజయ్యలకు నామినీలుగా ఉన్న బత్తుల రాజేశ్వరి, గోపతి నారాయణల నుంచి అక్రమంగా లబ్ది పొందిన సొమ్ము రూ. 5 లక్షల చొప్పున మొత్తం రూ. 10 లక్షలు రికవరీ చేయాలని ఆర్డీవో ఆదేశాలతో దండేపల్లి తహసీల్దార్ నోటీసులు జారీ చేశారు. నోటీసులకు లబ్దిదారుల కుటుంబీకులు స్పందించకపోవడంతో వారికి చెందిన...

మిగతా 7వ పేజీలో

సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఉపముఖ్య మం త్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైద్రాబాద్ నుంచి సింగరేణి అధికారులు, కలెక్టర్‌లతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సౌర విద్యుత్ ఉత్పాదకత దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని, రాష్ట్రంలోని ప్రభుత్వ భవనాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములు, ఆర్‌ఓఎఫ్‌ఆర్ భూముల వివరాలతో నిర్ణీత నమూనా ప్రకారం నివేదిక రూపొందించి వారం రోజుల్లోగా సమర్పించాలన్నారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో 6లక్షల17వేల ఎకరాల్లో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఈ క్రమంలో 3 సంవత్సరాలలోపు ప్రక్రియ పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు అను వైన ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఖాళీ ప్రభుత్వ స్థలాల వివ రాలను నిర్ణీత నమూనాలో అందించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామన్నారు.

సామగూడెంలో తాగునీటికి కటకట



సామగూడెం చేతి పంపు వద్ద ఖాళీ బిందెలతోనిరసన తెలుపుతున్న మహిళలు

కాసిపేట, ఆగస్టు9 (ఆంధ్రజ్యోతి): సామగూడెంలో గత ఆరు నెలలుగా నెలకొన్న తాగునీటి ఎద్దడిని నివారించాలని కోరుతూ శనివారం స్థానిక మహిళలు చేతిపంపు వద్ద ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. ఈ సం దర్భంగా స్థానిక మహిళలు మాట్లాడుతూ ఆరు నెలల క్రితం వాటర్ ట్యాంక్ వద్ద మోటార్ చెడిపోయింది. దానికి మరమ్మతులు చేపట్టాలని అధికారులకు చెప్పిన ఎవరు పట్టించుకోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. నెల క్రితం ఉన్నఒక చేతి పంపు కూడ చెడిపోవడంతో కనీస అవసరాలకు నీరు లేక అవస్థలు పడుతున్నామన్నారు. చిన్న అవసరాలకోసం వాగును ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత శాఖఅధికారులు స్పందించి తాగునీటి సౌకర్యం కల్పించాలని మహిళలు కోరుతున్నారు.

ఆదివాసీ గిరిజన సంక్షేమానికి పెద్దపీట

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం



తాళ్లపేటతో ర్యాలీలో పాల్గొన్న గిరిజనులు

దండేపల్లి ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిస్తూ ఆదివాసి గిరిజనుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర గిరిజన ఆర్థిక కో-ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకోని శనివారం దండేపల్లికి భారీగా తరలివచ్చారు. ముందుగా తాళ్లపేటలో కొమురం భీం విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేసి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివార్పించారు. అక్కడ నుంచి దండేపల్లి వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. ఆదివాసి గిరిజన సంక్షేమానికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆహర్నిషలు కృషి చేస్తోందన్నారు. ఆదివాసిలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కారం చూపుతుందన్నారు. కార్యక్రమంలో ఆదివాసి సేన జిల్లా అధ్యక్షుడు పెంద్రం శ్రీనివాస్, నాయకులు రాము పటేల్, సోము. జంగు, కాంతరావు, మాన్కు, సంతోష్, కిషన్ అర్జున్, శంకర్, రమేష్, పాల్గొన్నారు.



కాసిపేటలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించుకున్న గిరిజనులు

కాసిపేట: ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను మండలంలో గిరిజన సంఘాలు శనివారం ఘనంగా నిర్వహించాయి. దేవాపూర్, కొండాపూర్ యాప, కాసిపేట, చిత్రమ్‌గూడెం, సాలేగూడెం, సోనాపూర్, పల్లంగూడ, గొండుగూడెంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరించారు. గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆదివాసీ గూడాల్లో కనీససౌకర్యాలు మెరుగు పరిచి ఆదివాసీలకు సముచిత న్యాయం జరుగాలని ఆకాంక్షించారు. 12శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలని, పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం కొమురం భీం విగ్రహానికి దండవేసి నివాళులు ఆర్పించారు గిరిజన సంఘాల నాయ కులు అడె జంగు, మడావి వెంకటేశ్, ఆత్రం జంగు, సంద్రభూమన్న, హన్మంతు, అనంతరావు పాల్గొన్నారు.

జన్నారం: ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మండలంలో ని ఆదివాసీలు అంబేద్కర్ విగ్రహం వద్ద కొమురంభీం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఆదివాసీ, కాంగ్రెస్ నాయకులు ముజాఫర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుర్గం లక్ష్మీనారాయణ, ఫసియుల్లా, సతీష్, రాజన్న, ఇంధయ్య పాల్గొన్నారు.

● ఆదివాసీ గ్రామాలైన కొత్త పేట, కోలంగూడ, రాయికుంట గ్రామాల్లో జెండాలు ఆవిష్కరించా రు. అనంతరం తెలంగాణ ఆదివాసీ సంఘం కన్వీనర్ ఆత్రం రవి కుమార్ మాట్లాడుతూ అడవిలో ఉంటూ జీవనం వెల్లదీసే ఆదివాసీలను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయన్నారు. ఆదివాసీ నాయకులు మర్సకోల వసంత్, సోనేరావు, యశ్వంత్‌రావు, రాజేశ్, రాములు, శ్రీనివాస్, రాజేశ్వర్, దర్ము, గంగు పటేల్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బెల్లంపల్లి: పోడు భూముల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆదివాసీల సంఘం నాయకులు అ న్నారు. శనివారం మండలంలోని గొండు గూడలో ప్రపంచ ఆదివాసీల దినోత్సవం సందర్భంగా ఆదివాసీలు జెండా ఎగురవేసి డోలు వాయిద్యాలతో నృత్యాలు చేసి మాట్లాడారు. ఈకార్యక్రమంలో బొజ్జిరావు, సోనేరావు, హన్మంతు, అశోక్, నాగేశ్, తిరుపతి పాల్గొన్నారు.

భీమారం : మండల కేంద్రంలో శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్స వాన్ని ఆదివాసీ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. జిల్లా నా యకుడు తైనేని రవి, మండల అధ్యక్షుడు రొడ్డ శ్రీనివాస్‌లు నాయకపోడు కా లనీలో సంఘం జెండాను ఎగురవేశారు. బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు మారినేని లచ్చన్న, నాయకులు పాల్గొన్నారు.

తాండూర్ : మండలంలోని నర్సాపూర్ గ్రామంలో సంఘం మండల కన్వీనర్ ఆత్రం బాజీరావు జెండాను ఆవిష్కరించారు. సీపీఎం మండల కార్యదర్శి దాగం రాజారాం, గిరిజన సంఘం నాయకులు సోయం జంగు, ఆత్రం జంగు, శ్యామ్‌రావు, బుజ్జిరావు, అనిల్‌కుమార్, జలపతిరావు, పార్వతి, బీంరావు, పాల్గొన్నారు.

మందమర్రిరూరల్ : అందుగులపేట గ్రామంలో ఆదివాసీ దినోత్స వాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. ఆదివాసీ సంఘం జిల్లా గౌరవా ధ్యక్షుడు లౌడం రాజ్‌కుమార్ మాట్లాడుతూ ఆదివాసీలందరు ఐక్యంగా ఉండి పోరాటాలు చేయాలని సూచించారు. జిల్లాప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, వంశీ, సుమన్, నరేష్ పాల్గొన్నారు.



జన్నారంలో కొమురం భీం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తున్న నాయకులు

కోటపల్లి : మండలంలోని ఆల్గామ గ్రామంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం సీనియర్ నాయకుడు మడె వెంకటస్వామి జెండా ఆవిష్కరించారు. అతిథిగా హాజరైన తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జి ల్లా కార్యదర్శి ఎర్మ పున్నం హాజరై మాట్లాడారు. నాయకులు వెంకట స్వామి, శేఖర్, సమ్మయ్య, రమేష్ ,సంతోష్ పాల్గొన్నారు.

నెన్నెల :మండలంలోని మైలారంలో శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని గిరిజనులు ఘణంగా జరుపుకున్నారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంప్రదాయ నృత్యాలు చేస్తూ జెండాను ఎగురవేశారు. తుండుందెబ్బ ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులు జంబి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పద్మావతికాలనీలో చోరీ



పరిశీలిస్తున్న పోలీసులు

మందమర్రిరూరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మండంలోని గద్దెరాగడి పద్మావతికాలనీలో శనివారం తెల్లవారు జామున దొంగతనం జరిగింది. రామకృష్ణపూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం భూపాలపల్లిలో ఉంటూ సింగరేణి ఉద్యోగం చేస్తున్న మేకల రాజయ్య గద్దెరా గడిలోని పద్మావతి కాలనీలో నూతనంగా ఇల్లు నిర్మించుకున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం చేసుకోవడానికి భూపాలపల్లి నుంచి రాజయ్య కుటుంబీకులతో వచ్చాడు. వరలక్ష్మీ వ్రతం చేసిన తర్వాత రాత్రి 11 గంటలకు అంతా నిద్రపోయారు. తెల్లవారుజామున 3 గంటలకు లేచి చూసే సరికి ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉండడం, నిద్రపోయే ముందు బ్యాగులో పెట్టిన 13 తులాల బంగారు ఆభరణాలు కనిపించకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్‌లు పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

నులిపేద్దాం



- నివారణకు అల్బెండజోల్ మాత్రలు
- రేపటి నుంచి పంపిణీకి అధికారుల ఏర్పాట్లు

ఆసిఫాబాద్‌రూరల్/ నెన్నెల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కడుపులో నులిపురుగులతో పిల్లలు అనారోగ్య సమస్యలతో బాధపడుతుంటారు. వాటిని దూరం చేసి చిన్నారులు ఆరోగ్యవంతంగా ఎదిగేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా 1 నుంచి 19 ఏళ్లలోపు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేపడుతోంది. ఈ మేరకు జిల్లాలోని వైద్యశాఖ అధికారులు అందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. 11, 18 తేదీల్లో పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో నులిపురుగు నివారణ మాత్రలను పంపిణీ చేయనున్నారు.

వ్యాప్తి ఇలా..

అపరిశుభ్ర వాతావరణం, మురుగు కాలువలు, నిలువ నీరు, జంతువుల మలం తదితరాలు నులిపురుగు వ్యాప్తికి కారణం. నిల్వ ఉన్న చెడిపోయిన ఆహారం, ఉడకని మాంసం వంటివి కూడా నులి పురుగుల వ్యాప్తికి కారణమవుతాయి. తీపి, పిండి పదార్థాలు ఎక్కువగా తీసుకున్నా, మల బద్ధకం ఉన్నా నులిపురుగులు తయారవుతాయి. పిల్లలు మట్టిలో ఆడుకున్నపుడు గోళ్లలో మట్టి ఉండిపోతుంది. చేతులను నోట్లో పెట్టుకోవడం, చేతులను కడగకుండా భోజనం చేయడం వంటి కారణాలతోనూ నులి పురుగులు సోకుతాయి.

ఇవీ లక్షణాలు..

నులి పురుగులు పొట్టలో చేరి ఆపై మలద్వారం వద్ద గుడ్లు పెడతాయి. దీంతో దుర దగా ఉంటుంది. తెల్లమచ్చలు కనిపిస్తాయి. అజీర్ణంతో పాటు వాంతులు, విరేచనాలు అవుతుంటాయి. కొన్ని సందర్భాల్లో రక్తహీనత లాంటివి తప్పవు. వాటితో పాటు వృద్ధి చెందే ఇతర క్రిముల వల్ల శక్తి క్షీణించడం, శారీరక ఎదుగుదల ఉండకపోవడం వంటివి ఎదురవుతాయి.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఆహారం తీసుకునే ముందు చేతులను సబ్బు తో శుభ్రంగా కడగాలి. పిల్లలకు దీనిపై అవగాహన కల్పించాలి. చేతి గోళ్లు చిన్నవిగా కత్తిరించుకోవాలి. గోళ్లలో మట్టి లేకుండా చూసుకోవాలి. పాదరక్షలు ధరించాలి. అప్పుడే తయారు చేసిన వేడి ఆహారం తీసుకోవాలి. పిల్లలకు తీపి పదార్థాలు, చాక్లెట్లు, మలబద్ధకానికి కారణమయ్యే మైదా పిండి వంటలు బాగా తగ్గించాలి. 1 నుంచి 19 ఏళ్లలోపు పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా వేయించాలి.

జిల్లాలో ఇలా..

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు 28, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు 909, అంగ న్‌వాడీ కేంద్రాలు 919 ఉన్నాయి. ఇందులో ఒకటి నుంచి ఐదు వరకు అంగన్‌వాడీ కేంద్రాలలో 36వేల మంది ఉన్నారు. ప్రభుత్వ పాఠశాల/కళాశాలల్లో 6 నుంచి 19 వరకు 1,27, 907 మంది, బడిబయట ఉన్న 6నుంచి19 వరకు 3,795 మంది ఉన్నారు. మొత్తం జిల్లాలో 1,67,702 మంది (1 నుంచి 19) పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు వేయాలని నిర్ణయించారు.

ఏర్పాట్లు పూర్తి చేశాం..

సీతారాం, జిల్లా వైద్యాధికారి



జిల్లాలో సోమవారం నిర్వహించే జాతీయ నులిపు రుగుల దినోత్సవానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. జిల్లాలో 1,67,702 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. 1నుంచి19 ఏళ్ల వయస్సుగల అంగన్ వాడీ, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు/కళాశాల పిల్లల కు ఈ మాత్రలు వేయనున్నాం. ఈనెల 11న తప్పిన పిల్లలకు ఈనెల 18న వేసేందుకు చర్యలు తీసుకుంటాం.

భారీగా గుట్కాలు పట్టివేత

వాహనాన్ని సీజ్ చేసిన హాజీపూర్ పోలీసులు



పోలీసులు పట్టుకున్న గుట్కాలు

హాజీపూర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): హాజీపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని రాపల్లి స్టేజీ వద్ద పోలీసు వాహన తనిఖీల్లో భారీగా నిషేధిత గుట్కాలు పట్టుబడ్డాయి. హాజీపూర్ ఎస్ఐ స్వరూప్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం శనివారం జన్నారం నుంచి మంచిర్యాల వైపు అనుమానాస్పదంగా వెళ్తున్న బొలేరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా భారీ మొత్తంలో నిషేధిత గుట్కా(అంబర్) బ్యాగులను గు ర్తించామని తెలిపారు. గుట్కా తరలిస్తున్న ఇద్దరి వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. పట్టుబడిన 30 బ్యాగుల విలువ రూ.1.70లక్షలు ఉంటుందని తెలిపారు. చర్యల నిమిత్తం జి ల్లా ఫుడ్‌సేఫ్టీ అధికారికి పంపించామన్నారు. తనిఖీల్లో కానిస్టేబుళ్లు చంద్రశేఖర్, సత్యనారాయణ, గంగాధర్, తిరుపతి పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న ఇసుక పట్టివేత



పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు

కోటపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాపన్‌పల్లి సమీపంలోని ప్రాణహిత నది నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌లను శనివారం పట్టుకున్నట్లు ఎస్ఐ రాజేందర్ తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి పట్టుకున్నామన్నారు. డ్రైవర్లు అట్టేల వెంకటేష్, గగ్గురి జగన్, ట్రాక్టర్ ఓనర్లు గోనె సత్యనారాయణ, మనిశెట్టి ప్రశాంత్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం



మాట్లాడుతున్న హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్

రెబ్బెన, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటే పోరాటాలనే సాధ్యమవుతుందని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ తెలిపారు. శనివారం స్థానిక హెచ్ఎంఎస్ యూనియన్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుర్తింపు సంఘం కేవలం కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నట్టు తెలిపారు. అలవెన్స్ ఆదాయ పన్ను మాఫీ చేయిస్తామని చెప్పి ఇంత వరకు పరిష్కరించటం లేదన్నారు. గెలిచి 18 నెలలు కావస్తున్న ఇంత వరకు సమస్యకు పరిష్కారం దొరకటం లేదన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు త్వరలోనే భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా వైస్ ప్రసిడెంట్ రాజబాబు, సెక్రటరి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీఎం కార్యాలయంలో రాఖీ వేడుకలు



జీఎంకు రాఖీ కడుతున్న మహిళా ఉద్యోగులు

మందమర్రిటౌన్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : రాఖీ పండగను పురస్కరించుకుని శనివారం స్థానిక జీఎం కార్యాలయంలో మందమర్రి ఏరియా జీఎం దేవేందర్‌కు మహిళ ఉద్యోగులు రాఖీలు కట్టారు. స్వీట్లు తినిపించారు. జీఎం మాట్లాడుతూ మహిళ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం పెద్దపీట వేస్తుందన్నారు. మహిళలకు సైతం పూర్తిస్థాయిలో అవకాశాలు ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పీఎం శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

లాభాలను వెంటనే ప్రకటించాలి

జైపూర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థ గత ఆర్థిక సంవత్సరం సాధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలని సీఐటీయూ ఐకే 1ఏ గని పిట్ సెక్రటరీ సిరికొండ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం ఐకే 1ఏ గనిలో గని మేనేజర్ కోటయ్యకు వినతి పత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ కార్మికులకు 35 శాతం లాభాల వాటాను వెంటనే పంపిణీ చేయా లన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరం కార్మికులకు లాభాల వాటా పంపిణీ చేయగా మిగిలిన డబ్బులు ఎంత మేరకు అభివృద్ధి చేశా రో కార్మికులకు చెప్పాలని కోరారు. కార్యక్రమంలో వెంకటరెడ్డి, కాదిర్‌పాషా, వినయ్, మోయినోద్దీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆదివాసీల అభివృద్ధికి కృషి



కుమరం భీం చిత్రపటానికి పూలమాల వేస్తున్న అధికారులు

ఆసిఫాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా ఎస్పీ కాంతిలాల్ సుభాష్ పాటిల్, జిల్లా గిరిజన అభివృద్ధి రమాదేవిలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఆదివాసీ, గిరిజనులు సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచ ప్రసిద్ధి చెందాయని, వాటిని కాపాడుకుంటూ భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు. జల్ జంగల్ జమీన్ కోసం పోరాటం చేసిన కుమరం భీం స్ఫూర్తిగా ఆదివాసీలు ముందుకు సాగాలని చెప్పారు. ఆకాంక్షిత బ్లాక్ కింద ఎంపికైన తిర్యాణి మండలం రెండు సార్లు జాతీయ స్థాయి అవార్డు పొందిందని గుర్తు చేశారు. సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో అవార్డు పొందడం అధికారుల సమన్వయంతో సాధ్యపడిందన్నారు. జీవో 49 రద్దు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. ఆదివాసీల అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో రక్తహీనత నివారణ కోసం పౌష్టికా హారం ప్రభుత్వం అందిస్తుదన్నారు. విద్యాభివృ ద్ధిలో భాగంగా అదనపు తరగతి గదులు నిర్మించి గుణాత్మక విద్యను అందించేదుకు చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. జిల్లాకు నూతన వసతి గృహాలు మంజూరు అయినట్లు తెలిపారు. ఎస్పీ కాంతిలాల్ పాటిల్ మాట్లాడుతూ ఆదివాసీలకు పోలీసు శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. ఆదివాసీల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధుల మీదుగా ర్యాలీ నిర్వహించారు. కుమరం భీం, అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుస్సాడీనృత్యాలతో, డప్పు చప్పుళ్ల మధ్య ఆదివాసీ భవన్‌కు ర్యాలీగా చేరుకున్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి సీతారాం, అటవీ డివిజన్ అధికారి దేవిదాస్, గోండ్వానా మహాసభ నాయకులు అర్జు, జీసీడీవో శకుంతల, గిరిజన క్రీడల అధికారి మీనారెడ్డి, మాజీ ఎంపీ బాపురావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఏసీఎంవో ఉద్ధవ్ తదితరులు పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనే లక్ష్యం

- అవగాహన కల్పిస్తున్న అధికారులు
- జిల్లాలో 508 మంది వ్యాధి బాధితులు



జైనూర్‌లో ఏర్పాటు చేసిన క్షయ వ్యాధి కేంద్రం

జైనూర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): క్షయ (టీబీ) వ్యాధిని దేశంలో పూర్తిగా అరికట్టాల నేది కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. అవ గాహనతోనే క్షయ వ్యాధి అంతం చేయవచ్చ ని వైద్యాధికారులు చెబుతున్నారు. మనిషిని పూర్తిగా బలహీన పరచి మరణానికి దగ్గర చేసే క్షయ వ్యాధిపై పూర్తిగా అవగాహన ఉంటేనే దీని నుంచి రక్షణ పొందవచ్చు. చాల మందికి సరైన అవగాహన లేక పోవ డంతో వ్యాధి తీవ్రత పెరిగి ఉపిరితిత్తులు చెడి పోయి ఆయాసం, దగ్గు, తరచూ జ్వరం రావడం, బరువు తగ్గి పోయి రోగ నిరోధక శక్తి పూర్తిగా క్షీణిస్తుంది. ఈ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాలో వం ద రోజుల ప్రణాళికతో బాధితుల గుర్తింపు నకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి పరీక్షలు నిర్వహిస్తున్నారు.

12 పీహెచ్‌సీల పరిధిలో

జిల్లాలో 12 పీహెచ్‌సీల పరిధిలో 508 మంది క్షయ వ్యాధి బాధితులు ఉన్నారు. వారికి అవసరమైన మందులను అందిస్తున్నారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ద్వారా వైద్య బృందాలు గ్రామాల్లో పర్యటించి అనుమానితులకు పరీక్షలు చేసి అవసరమైన వారికి చికిత్స అందిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాలో గడిచిన జూన్ 1 నుంచి 100 రోజుల కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నారు. ఆరోగ్య కేంద్రాల వారీగా ప్రత్యేక బృందాలు గ్రామాల్లో పర్య టిస్తున్నాయి. బృందంలో వైద్యాధికారితో పాటు క్షయ వ్యాధి పర్యవేక్షకుడు, సబ్ సెంటర్ పరిధిలోని ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ఉన్నారు. వీరు అనుమానితులను గుర్తించి అవసరమైన వారికి పరీక్షలను చేప డుతున్నారు. గత ఏడాది జిల్లా వ్యాప్తంగా 609 మంది క్షయ వ్యాధి బాధితులు ఉన్నట్లు తేలింది. ఈ ఏడాది నిర్వహిస్తున్న ప్రత్యేక డ్రైవ్‌లో ఇప్పటి వరకు 508 మంది బాధితులు ఉన్నట్లు బృందం సభ్యులు గుర్తించారు.

లక్షణాలను గుర్తించేందుకు..

క్షయ వ్యాధి లక్షణాలను గుర్తించేందుకు జిల్లాలోని కౌటాల, కాగజ్‌నగర్, జైనూర్, ఆసిఫాబాద్, తిర్యాణి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ట్రూ నాట్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. వీటి ద్వారా టీబీ నిర్ధారణ జరుగుతోంది. కానీ కొన్ని సందర్భాల్లో అనుమానితులకు వ్యాధి నిర్ధారణ జరగనప్పుడు ఛాతీ ఎక్సరే తీయాల్సిన అవసరం ఉంది. ఆయా కేంద్రంల్లో ఇవి అందుబాటులో లేక పోవ డంతో బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కేంద్రంలో మాత్రమే ఇది అందుబాటులో ఉంది. మారుమూల గ్రామాల ప్రజలు వ్యయ ప్రయాసాలకు ఓర్చి పరీక్షల కోసం వెళ్లాల్సి వస్తుంది. కాగజ్‌నగర్ పీహెచ్‌సీలో ఎక్స్‌రే అందుబాటులో ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ప్రారంభించలేదు. ఇక్కడ ల్యాబ్ సూపర్ వైజర్ పోస్టు కూడా ఖాళీగా ఉన్నట్లు చెబుతున్నారు.

ఉపాధిపై నిఘా

- ఉపాధి హామీ పనులకు జియోటాగింగ్
- అక్రమాలకు చెక్ వేసేందుకు చర్యలు



ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు(ఫైల్)

బెల్లంపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ కూలీలకు వారి ఊరిలోనే పనులు కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉపాధిహామీ పథకాన్ని అమలు చేస్తోంది. ఉపాధిహామీ పథకం పారదర్శకంగా అమలు జరిగేలా చూసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్చచరణ రూపొందించింది. ఇందులో భాగంగా సాంకేతిక చర్యలతో పాటు మొబైల్ మానిటరింగ్ సిస్టంతో పాటు జియోటాగింగ్ చేయనున్నారు. దీంతో ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు పాల్పడే అవకాశాలు లేకుండా పనుల్లో పారదర్శకతకు అవకాశం ఉంటుంది.

జిల్లాలో 73,323 మంది..

జిల్లాలోని 16 మండలాల పరిధిలోని 311 గ్రామ పంచాయతీల్లో మొత్తం 73,323 మంది ఉపాది హామీ కూలీలు ఉన్నారు. మొత్తం 77,965 జాబు కార్డులు ఉన్నాయి. ఉపాధిహామీ కూలీలు పనికి రాగానే ఒకసారి 4గంటల తరువాత మరోసారి ఫొటోలు తీసి వాటిని నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్‌లో అధికారులు అప్రోచ్ చేస్తారు. కూలీల వేతనాలు చెల్లింపు సమయంలో ఈ ఫొటోలను తప్పనిసరిగా పరిశీలిస్తారు. ఈ నిబంధనలను గత కొద్ది నెలలుగా ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇందులో భాగంగా అధికారులు ఉదయం పని ప్రారంభ ప్రదేశం ఫొటోకాకుండా వేరే ఫొటో పెట్టారా అందులో కనిపించే వ్యక్తులు మస్టర్‌లో హాజరైనవారి సంఖ్యలో తేడా ఉందా అనేవి పరిశీలిస్తారు. ఉదయం తీసిన ఫొటోలో ఉన్నవారే మధ్యాహ్నం తీసిన ఫొటోలు ఉన్నారా లేదా అని గమనిస్తారు.

మొబైల్‌మానిటరింగ్ సిస్టంతో..

జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పనులకు సంబంధిత అధికారులు మొబైల్‌మానిటరింగ్ సిస్టంతో పాటు జియోటాగింగ్ విధానాన్ని చేయనున్నారు. ఉపాధి హామీ పనులు చేపట్టే ప్రదేశంలో ఆ ప్రదేశాన్ని గుర్తించి ముందుగా సంబంధిత అధికారులు జియోటాగింగ్ చేయనున్నారు. పని చేపట్టే ప్రదేశం ఎంత విస్తీర్ణంలో ఉంది దానికి ఎంత వ్యయం అవసరం ఉంటుందని అంచనాను అధికారులు రూపొందించుకుంటారు. సంబంధిత అధికారుల ఆమోదంతో చివరికి కలెక్టర్‌కు విషయం తెలియజేస్తారు. పని ప్రదేశాలకు జియోటాగింగ్ చేయడం ద్వారా మళ్లీ అదే ప్రదేశానికి పని చేసే వీలులేకుండా ఉంటుంది. దీంతో అక్రమాలకు పాల్పడే అవకాశం ఉండదు. గతంలో ఉపాధిహామీ పనుల విషయంలో ఎన్నో అక్రమాలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఉపాధి హామీ పనులపై ప్రభుత్వం నిఘా పెంచింది. ఇందులో భాగంగా ఉపాధిహామీ పనుల్లో అక్రమాలను అరికట్టేందుకు జియోటాగింగ్ విధానంతో పాటు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్‌ను రూపొందించి అవకతవకలు జరుగకుండా చర్యలు చేపట్టనుంది. అక్రమాలకు అడ్డుకట్ట పడనుందని చెబుతున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

- దెబ్బతిన్న ఫ్లైఓవర్ కింది రోడ్డు
- రాకపోకలకు ప్రయాణికుల అవస్థలు



పగిలిపోయిన స్లాబ్‌లు

కాగజ్‌నగర్ టౌన్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి కింద ఉన్న రోడ్లపై మురికి కాలువపై ఉన్న స్లాబ్‌లతో ప్రమాదం పొంచి ఉంది. రాత్రి సమయాల్లో ప్రయాణికులకు ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై ఇరువైపుల ఉన్న స్లాబ్ కవర్‌లు పగిలి పోయాయి. మరి కొన్ని చోట్ల పైనుంచి వెళ్లే వరద నీరు వెళ్లేందుకు రాడ్లతో జాలీలు పై కప్పుగా ఏర్పాటు చేశారు. జాలీలు, స్లాబ్ కల్వర్టులు పగిలి పోయి, రాడ్లు విరిగి పోయి బయటపడుతున్నప్పటికీ ఏండ్లుగా పట్టించుకోవడం లేదు. గతంలో పలుమార్లు వాహనదారులు, పాదచారులు స్లాబ్ కల్వర్టుపై నుంచి వెళుతూ ప్రమాదాలు జరిగిన సంఘటనలున్నాయి. ఒక బైక్ ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడిన సంఘటన జరిగింది. ఆర్వోబీ కింది భాగంలో ఇరువైపులా వ్యాపార సముదాయాలు ఉండడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఆర్వోబి కింది భాగంలో మురికి కాలువపై రోడ్డు నిర్మించారు. మురికి కాలువ ఉండడంతో పలు చోట్ల స్లాబ్‌లు, ఇనుప జాలీలు ఏర్పాటు చేశారు. నిత్యం వందలాది వాహనాలు, బైక్‌లు వెళుతుండడం తో వాటి బరువుకు స్లాబ్‌లు, జాలీలు కుంగి పోతున్నాయి. దీంతో ప్రమాదం పొంచి ఉందని చెబుతున్నారు.

దశాబ్దకాలంగా తిప్పలు..

దశాబ్ద కాలంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి కింది భాగంగా కల్వర్టులు, స్లాబ్‌లు ఊడిపోతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. కొన్ని చోట్ల ప్రమాదకరంగా స్లాబ్‌లు కూడా లేకపోవడంతో కింది భాగంలో ఉన్న మురికి కాలువలో పడి పోయే అవకాశాలున్నాయి. రాత్రి పూట ప్రయాణం చేసే వాహనదారులు మరింత ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ పట్టించుకో కుండా వదిలేయడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఆర్వోబీ నిర్మాణం జరిగి దశాబ్దకా లంకు పైగా అవుతున్నప్పటికీ ఇంకా బ్రిడ్జి కింది భాగంలో అస్తవ్యస్త పరిస్థితులే కనిపిస్తున్నాయి. అధికారులు ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టాలని పట్టణవాసులు కోరుతున్నారు.

ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

మందమర్రిటౌన్, ఆగస్టు9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రజల సంక్షేమం ప్రగతే లక్ష్యంగా తమ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని యువజన విభాగం నాయకులు రాయబారపుకిరణ్, జావీద్‌ఖాన్, శంకర్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు. 18నెలల్లో తమమంత్రి డాక్టర్ జి. వివేక్ స్వామి విద్యా, వైద్యానికి వందల కోట్లు తీసుకొచ్చి అభివృద్ధిలో ముందు నిలిపారని పేర్కొన్నారు. ఇప్పటికే అభివృద్ధిని చూసి తట్టుకోలేని వారు లేని పోని విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో నెంబర్ వన్‌గా నిలుపడంతో సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత పాలకుల విధానాల మూలంగా రాష్ట్రంలో ఖజాన లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలకు డోకా లేకుండ కల్పిస్తున్న ఘనత తమదే అని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో మళ్లీ మెజార్టీ స్థానాలను తమ పార్టీ విజయం సాధిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు గణేష్, సురేందర్, సాయికిరణ్, సతీష్, చింటు, సైగన్, తరుణ్, వేణు, రాజేశ్, మణిదీప్, సోమెల్, బన్ని పాల్గొన్నారు.

ఘనంగా యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు...

పట్టణంలోని మంత్రిక్యాంప్ కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలను యూత్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. నాయకులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. స్థానిక సంస్థలఎన్నికల్లో పార్టీ కోసం పని చేయాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ నాయకులు కిరణ్, జావీద్‌ఖాన్, శశిధర్, రవికిరణ్, పాల్గొన్నారు.

డాక్టరేట్ సాధించిన యువకుడికి సన్మానం



దండేపల్లిలో రవికుమార్ దంపతులను సన్మానిస్తున్న నేతకాని సంఘ నాయకులు

దండేపల్లి ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి చెందిన గొల్లపెల్లి పోచన్న- ప్రమీల దంపతుల కుమారుడు రవికుమార్ ఇటీవల పిహెచ్‌డి డాక్టరేట్ సాధించడం పట్ల శనివారంనేతకాని సంఘం ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సత్కరించారు. రవికుమార్ పశ్చిమబెంగాల్లో ఆబిధాన్ చంద్ర కృషి విశ్వవిద్యాలయం నుంచి వ్యవసాయ పంటల కీటకాలపై అధ్యయన శాస్త్రంలో ఐదేళ్లలుగా పరిశోధన చేసి నేషనల్ టెస్ట్‌లో 3వ ర్యాంకు సాధించి పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టా పొందాడు. నిరుపేద కుటుంబంలో జన్మించిన రవికుమార్ డాక్టరేట్ పట్టా సాధించడం పట్ల అతని కుటుం బ సభ్యులను సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహార్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి గోళ్ల రాజమల్లు, మండల అధ్యక్షకార్యదర్శు ఇస్తాకర్, సాయి రాజలింగు, దుర్గం గురువయ్య, నాయకులు దుర్గం శ్రీనివాస్, చంద్రయ్య పాల్గొన్నారు.

నర్సరీలో బహిరంగ వేలం

భీమారం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : భీమారంలోని ఐటీడీఏ ఉద్యాన నర్సరీలోని వివిధ రకాల చెట్లను బహిరంగ వేలం వేస్తున్నట్లు ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. మామిడి, సపోటా చెట్లతో పాటు వెదురు, సరుగుడు, దర్శినం, అశోక, తుమ్మ ఆయిల్‌ఫాం, చింత, నేరేడు, ఉసిరి మొదలైన చెట్లు ఉన్నాయని, వీటిని నరికి మొద్దులు తీసుకుని పోవడానికి ఈ నెల 13న భీమారంలోని ఉద్యాన నర్సరీలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు నర్సరీ సాంకేతిక అధికారి 9703333111లో సంప్రదించాలన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నెన్నెల, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : జూన్ 5వ తేదీలోగా కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు, రైతుబీమా పథకానికి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని నెన్నెల ఏఈవో రామ్‌చందర్ కోరారు. కొత్త పట్టాదారు పాసుపుస్తకం, రైతు ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డుల నకలు కాపీలు దరఖాస్తుకు జతచేయాలని పేర్కొన్నారు. ఈ నెల 12లోపు రైతు వేదికలో దరఖాస్తులు సమర్పించాలన్నారు. ఈ పాటికే బీమా ఉన్నవారు నామిని మార్పు, ఇతర చేర్పుల కోసం కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

పాతదైనా..పర్లేదు



- సెకండ్ హ్యాండ్ కార్ల కొనుగోళ్లపై వినియోగదారుల ఆసక్తి
- మధ్యతరగతి వాళ్లకు అందుబాటు ధరల్లో ..
- పలు వెబ్‌సైట్లు, కన్సల్టెన్సీలలో రకరకాల కార్లు లభ్యం..

ఆదివారం ప్రత్యేకం..

మంచిర్యాలక్రైం, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఒక కుటుంబంలో ఇద్దరుంటే బైక్‌పై వెళ్తున్నారు. అదే కుటుంబంలో ముగ్గురు ఉంటే ద్విచక్ర వాహనంపైనే వెళ్తున్నారు. కానీ ముగ్గురు కంటే ఎక్కువ ఉంటే మాత్రం ఖచ్చితంగా నేటి రోజుల్లో కారు వినియోగం తప్పని సరిగా మారింది. మరి కారు కొనాలంటే లక్షల్లో మాట. ఒక మధ్య తరగతి వ్యక్తి వచ్చే కొద్ది పాటి ఆదాయంలో లక్షలు పెట్టి కారు కొనలేని పరిస్థితి. కొన్ని సందర్భాల్లో ఏదైనా అవసరం వచ్చినప్పుడు అద్దెకు కారు తీసుకుని అవసరాలు తీర్చుకుంటున్నారు. అలా అని నిత్యం అద్దె కార్లలో తిరగాలంటే వేలకు వేలు వెచ్చించాలి వస్తుంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే చాలా మంది మధ్యతరగతి ప్రజలు ప్రస్థుతం లక్షలు పెట్టికొనాల్సిన అవసరం లేకుండా సెకండ్ హ్యాండ్ కార్ల వైపు మళ్లుతున్నారు. అందుబాటు ధరల్లో దొరకడంతో పాటు ఫైనాన్స్ సౌకర్యం కూడా ఉండటంతో నెల కిస్తీలతో పాత కారైనా పర్లేదు అంటూ ముందుకెళ్తున్నారు. ఇలాంటి వారిని దృష్టిలో పెట్టుకుని జిల్లాలో పదుల సంఖ్యలో కన్సల్టెన్సీలు ఎంతో కండీషన్ ఉన్న కార్లను అమ్మకాలు సాగిస్తున్నారు. సెకండ్ హ్యాండ్ కార్ల అమ్మకాలపై ఆదివారం ప్రత్యేకం..

ఇతర రాష్ట్రాల వాహనాలకు డిమాండ్...

సెకాండ్ హ్యాండ్ వాహనాల కొనుగోళ్లలో స్వరాష్ట్ర వాహనాలే కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన వాహ నాలను కూడ కొనుగోలు చేస్తున్నారు. మన రాష్ట్రంలో వాహనాల ధరల కంటే 50వేల నుంచి 2లక్షల రూపా యల వరకు తక్కువగా రావడమే దీనికి కారణం. ఇటీవల ఢిల్లీ సర్కార్ నో పెట్రోల్, నో డిజీల్ వాహనాలపై ఆంక్షలు కఠినతరం చేయడంతో ఈ నిబంధనల కోసం వాహనదారులు కాల పరిమితి అయిన వాహనాలను అమ్మడమే ముఖ్య కారణం. ఒక రాష్ట్రంలో నమో దైన వాహనాలను మరో రాష్ట్రానికి బదిలీ చేసుకునేందుకు రవాణశాఖ అనుమతి అవసరం. వాహనాల రిజి స్ట్రేషన్ పత్రాలు, బీమా పత్రాలు, వాహన యజ మాని చిరునామ ఉన్న వాటిని సరి చూసుకుని కొనుగోలు చేయడం శ్రేయస్కరం. అలా అన్ని డాక్యుమెంట్లు ఉన్న వాటికి మాత్రమే రవాణా శాఖ అధికారులు నిరభ్యంతర పత్రం (ఎన్‌ఓసీ) అందజేస్తారు. దీంతో ఆ వాహనాన్ని ఎక్కడైన విక్రయించవచ్చు. మన రాష్ట్రానికి తీసుకొచ్చిన తరువాత ట్యాక్సీ చెల్లించి రవాణశాఖ నిబంధనల ప్రకారం లోకల్ రిజి స్ట్రేషన్ చేయించుకోవాలి.

పాత కార్ల కోసం వెబ్‌సైట్...

ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఓఎల్‌ఎక్స్ ఇది భారత దేశంలో సెకాండ్‌హ్యాండ్ కార్ల కోసం ప్రసిద్ధ మార్కెట్ ప్లేస్. ఇక్కడ కొనుగోలుదారుడు నేరుగా విక్రయదారులతో సంప్రదించవచ్చు.

అన్ని పత్రాలు చూసుకొని కొనాలి...

- సెకాండ్ హ్యాండ్ కార్లను కొనేటప్పుడు కారు గతంలో ఆక్సిండెంట్ అయిందా లేదా సరి చూసుకోవాలి.
- షోరూం క్లాక్‌ను సరి చూసుకోవాలి.
- ఇంజన్‌వాల్యు గతంలో వాహనదారుడు మెయింటెన్స్ చేసే దానిని బట్టి ఉంటుంది.
- రెండు మూడేళ్ల వాడిన కారు లేదా, 40వేల నుం చి లక్షలోపు (మీటర్ రీడింగ్) తిరిగిన కారు అయితే కండీషన్ బాగుంటుందని రిపేరర్స్ సూచిస్తున్నారు.
- ఏ కారు కొన్నా తెలిసిన మెకానిక్‌కు చూపించి తీసుకుంటే బాగుంటుందని నిపుణులు చెబుతున్నారు.

కార్ దేఖో...

ఇది వెరిఫైడ్ సెకాండ్‌హ్యాండ్ కార్లను విక్రయించే వెబ్‌సైట్. ఇక్కడ కొనుగోలుదారు బడ్జెట్ ప్రకారం కార్లను ఎంచుకోవచ్చు. అనువైన ధరల్లో కార్లు అందుబాటులో ఉంటాయి.

కార్ 24...

డ్రూమ్ ఆటో వంటి ఇతర వెబ్‌సైట్లను కూడా ఉపయోగించవచ్చు. కార్లను, కొనడానికి, అమ్మకానికి ఇవి ఉపయోగపడతాయి. వీటితో పాటు ఆయా జిల్లా కేంద్రాల్లో ఆటో కన్సల్టెన్సీలు పదుల సంఖ్యలో కార్లను తెచ్చి సరమైన ధరలకు కార్లు అందిస్తున్నాయి. మంచిర్యాల జిల్లా కేంద్రంలో సుమారు 15 నుంచి 20 ఆటో కన్సల్టెన్సీలు ఉన్నాయి. సెకాండ్ హ్యాండ్‌లో లక్ష రూపాయల నుంచి 15లక్షలకే పలు కంపెనీలకు చెందిన కార్లను అమ్ముతున్నారు. దీంతో కొత్తకార్ల ధరలను బేరీజు వేసుకొని చాలా మంది పాత కార్లకే మొగ్గు చూపుతున్నారు.



ఖర్చులను అంచనా వేయాలి...

కారు ధరతో పాటు ఇతర ఖర్చులను కూడ పరిగణలోకి తీసుకోవాలి. ఇన్సూరెన్స్ రిజిస్ట్రేషన్, ఇతర చార్జీలు బేరీజు వేసుకుని కార్లను కొనుగోలు చేయడం ఉత్తమం.

డీల్‌ను చర్చించుకోవాలి...

కొనుగోలు చేయాలనుకుంటున్నవారు విక్రయాదారుడితో చర్చించుకోవాలి. కారుకు సంబంధించి ఎన్‌వోసీ, సీసీ ఉన్నాయా లేదా అని చూసుకోవాలి.

ఫైనాన్స్ సదుపాయం..

సెకాండ్‌హ్యాండ్ కార్లు కొనేవారికి పలు కార్పొరేట్ సంస్థలతో పాటు ఫైనాన్స్ సంస్థలు ఇతర ప్రైవేటు బ్యాంక్‌లు సైతం కారు విలువలో 70శాతం ఫైనాన్స్ అందిస్తున్నాయి. దీంతో సెకాండ్ హ్యాండ్ కార్ల బిజినెస్ మరింత పెరిగింది.

డిమాండ్ పెరిగింది: ఎండీ అర్బాజ్ హుస్సేన్



సెకాండ్‌హ్యాండ్ కార్లకు డిమాండ్ పెరిగింది. కొత్తకార్లతో చూసుకుంటే సగం రేట్లకు దాని కంటే తక్కువ రేట్లకు కూడా కార్లు లభిస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా మంచి కార్లను మెకానికల్‌గా చూసిగా మంచి వాటిని తెచ్చి విక్రయిస్తున్నాం. మంచి కండీషన్ ఉన్న కార్లను, సింగిల్ హ్యాండ్ కార్లను ఎక్కువ గా అమ్ముతుంటాము. దీంతో వినియోగదారులు నమ్మకంతో వస్తుంటారు.

ఆదివాసీల హక్కుల పరిరక్షణ ధ్యేయం

కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : ఆదివాసీల హక్కుల, చట్టాల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి అందించడం కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించామని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. శనివారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివాసీ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల నుంచి ఐబీ చౌరస్తాలోని వైశ్య భ వన్ వరకు ఆదివాసీలు ర్యాలీ నిర్వహించారు. శాస్త్రీయ నృత్యాలు చేస్తూ ఆదివాసీల పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణే ధ్యేయమని, అటవీ హక్కుల సంరక్షణ చట్టాన్ని సంపూర్తిగా అమలు చేసేందుకు ప్రభుత్వం కార్యచరణ రూపొందించమన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీలకు జరుగుతున్న ఇబ్బందులను తమ దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి అధికారులను కేటాయించి సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో ప్రత్యేక అధికారులను నియమించి విద్యార్థుల సంక్షేమాన్ని పర్య వేక్షిస్తున్నామన్నారు. అటవీ భూములపై హక్కు పూర్తిగా ఆదివాసీలకే ఉంటుందని, ఇతరుల మాటలు విని మోసపోవద్దని వారి మాయ మాటలకు లొంగి భూములను దారాదత్తం చేయవద్దన్నారు. ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూములపై వారికి పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సైతం అంగీకారం తెలిపిందని ఎలాంటి ఇబ్బందులున్నా తనకు తెలియజేయాలన్నారు. పోడు భూములకు ఎక్కడా కూడా లోన్ ఇచ్చిన పరిస్థితులు లేవని, కేవలం ఈ జిల్లాలోనే ఒక బ్యాంకు లోన్ ఇచ్చిన ఘనత మనదేనని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా పోడు భూమములకు రుణాలు ఇచ్చిన ఘనత మనదేనని తెలిపారు. ఆదివాసీలు వారి పిల్లలందర్ని చదివించాలన్నారు. అనంతరం జిల్లా గిరిజన అబివృద్ధి అధికారి జనార్థన్, తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలకంటేశ్వర్ రావులు మాట్లాడుతూ ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూప డం సంతోషదాయకమన్నారు. ఆదివాసీలకు సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివాసీ భవన్ కేటాయించాలని, తమపై దాడులు ఆపివేయాలని, అక్రమ కేసులను ఎత్తివేయాలని కోరుతూ కలెక్టర్‌కు ఆదివాసీ సంఘం నాయకులు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాపు, జేక శేఖర్, నైతం లక్ష్మణ్, ఆడె జంగు, శంకర్, భార్గవ్, తిరుపతి, చిలకయ్య, రవీందర్, రాజ్‌కుమార్, హన్మంతు, ఆదివాసీలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్



జిల్లా కేంద్రంలో ర్యాలీగా వెళ్తున్న ఆదివాసీలు

నెలాఖరు వరకు వరినాట్లు వేసుకోవచ్చు

జిల్లా వ్యవసాయాధికారి చత్రునాయక్



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి : వరి నాట్లు ఎప్పటి వరకు వేసుకోవచ్చు?

డీఏవో: వరి నాట్లు ఈ నెల31 వరకు వేసుకోవచ్చు. వరి నారు ముదిరితే కొంత భాగం చుంచి వరినాట్లు వేసుకోవాలి. జిల్లాలో ఈ ఏడాది వరిసాగు విస్తీర్ణం పెరిగింది. ఇప్పటి వరకు 84వేల ఎకరాల్లో వరి నాట్లు వేసిన రైతులు ఇంకా 70వేల ఎకరాల్లో వరినాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారు.

ఆంధ్రజ్యోతి : వాతావరణ పరిస్థితులపై రైతులకు ఇచ్చే సూచనలు ఏమిటి?

డీఏవో : ఈ వర్షాకాలం సీజన్‌లో వర్షపాతం తక్కువగా నమోదు అవుతుంది. మెట్ట పంటలకు మాత్రం ఇబ్బంది లేదు. వర్షాధారణ పంటలకు కాస్తా ఇబ్బంది కలిగిన రాబోయే రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున జిల్లాలో 3లక్షల 22వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగుకానున్నాయి.

ఆంధ్రజ్యోతి : సరిపడే యూరియా అందుబాటులో ఉందా?

డీఏవో : పంట విస్తీర్ణంకు అనుగుణంగా యూరియా పంపిణీ చేస్తున్న ఈ నెల ఇప్పటి వరకు 2218.767 జిల్లాలో మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది. నానో యూరియా విక్రయించేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.

-హాజీపూర్,(ఆంధ్రజ్యోతి)

ఘనంగా రక్షాబంధన్..



జన్నారంలో..



సోదరుడికి రాఖీ కట్టిన అక్కలు



మందమర్రి మండలంలో..



తాండూర్‌లో చెట్టుకు రాఖీ కడుతున్న యువతులు



మందమర్రిలో తమ్ముడికి రాఖీ కడుతున్న అక్కలు



భీమారంలో..

మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఒక రోజు ముందే ఆడపడుచులు సొంతింటికి చేరుకుని తమ తమ సోదరులకు రాఖీ కట్టి దీవెనలు తీసుకున్నారు. నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని సోదరీమణులకు సోదరులు దీవెనలు అందించి రక్షాబంధన్ కానుకలు అందించారు. రాఖీ పండుగ సందర్భంగా జిల్లాలోని అన్ని బస్టాండ్‌లు, పలు కూడళ్లు రద్దీగా మారాయి.



నస్పూర్‌లోని సీసీసీలో అన్నయ్యలకు రాఖీ కడుతున్న చెల్లెలు



లక్షెట్టిపేటలో అన్నకు రాఖీ కడుతున్న సోదరి



దండేపల్లి కస్తూర్బాలో..



బెల్లంపల్లిలో..



మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య రాఖీ కడుతున్న నెన్నెల మాజీ ఎంపీపీ రమాదేవి, మాజీ జడ్పీటీసీ శ్యామల

కేసులతోనే సరిపెడతారా...?

(5వ పేజీ తరువాయి)

భూములను స్వాధీనం చేసుకోవాలని అధికారులు నిర్ణయించారు. ఇందులో భాగంగా అదే నెలలో నామినీలు ఇరువురికి అప్పటి తహసీల్దార్ హన్మంత రావు సెక్షన్-7 కింద డిమాండ్ నోటీసులు జారీ చేశారు. కొర్విచెల్మలోని గోపతి నారాయణకు సంబంధించిన భూముల సర్వే నెంబర్లు 35/6ఏలో 1. 1 ఎకరాలు, 52/6/1లో 1. 2ఎకరాలు, 236/5/1లోని 0. 22 ఎకరాల భూములతోపాటు ముత్యంపేటలోని బత్తుల రాజేశ్వరికి సంబంధించిన సర్వే నెంబర్లు 5/ఆలో 0. 4 ఎకరాలు, 39/ఆలో 0. 1 ఎకరాలు, 39/ఆలో 0. 32 ఎకరాలను జప్తు చేస్తున్నట్లు నోటీసులు జారీ అయ్యాయి. అక్రమంగా రైతు బీమా సొమ్ము పొందినందున తక్షణమే నామినీలు ఇద్దరు చెరో రూ. 5 లక్షలు ప్రభుత్వానికి చెల్లించాలని, లేనియెడల పైన పేర్కొన్న భూములను బహిరంగ వేలం ద్వారా విక్రయించి, సొమ్మును ప్రభుత్వ ఖజానాలో జమచేయ నున్నట్లు తహసీల్దార్ నోటీసుల్లో పేర్కొన్నారు. నాలుగేళ్లు గడిచినా సొమ్ము రికవరీ చేయకపోగా, కేవలం నోటీసుల జారీకే పరిమితం కావడం గమనార్హం.

ఎఫ్ఐఆర్ నమోదు...

రైతు బీమా పక్కదారి సంఘటనలో నిందితులపై దండేపల్లి పోలీసులు కేసులు నమోదు చేశారు. సంఘటనపై విచారణ జరిపిన మంచిర్యాల ఆర్డీవో ఆదేశాలతో వ్యవసాయశాఖ అప్పటి ఏఈవో సాయికృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అక్రమ మార్గంలో రైతు బీమా పొందిన మృతులకు నామినీగా ఉన్న బత్తుల రాజేశ్వరి, ఆమె భర్త తిరుపతి, గోపతి నారాయణతోపాటు మధ్యవర్తిత్వం నెరిపిన ముత్యంపేట ఎంపీటీసీ ముత్తె రాజయ్యపై ఐపీసీ 417, 420, 34 సెక్షన్ల కింద స్థానిక ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేశారు. ఈ విషయమై మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన కొండ నరేష్ అదే నెలలో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించాడు. రైతు బీమా అక్రమాల విషయంలో రాజకీయంగా ప్రమేయం ఉన్నందున కేసు నీరుగారి పోకుండా ఉండే ఉద్దేశ్యంతో ఆయన హెచ్‌ఆర్‌సీలో ఫిర్యాదు చేశారు. బాధ్యులపై ఎఫ్ఐఆర్ నమోదుకావడంతో కోర్టులో విచారణ జరుగుతోంది. అయితే సొమ్ము రికవరీకి నోటీసులు జారీ చేసినప్పటికీ ఇంతవరకు అది కార్యరూపం దాల్చలేదు.

బెల్లంపల్లిలో భారీ వర్షం

బెల్లంపల్లి, ఆగస్టు9 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో శనివారం భారీవర్షం కురిసింది. దీంతో పలు రహదారులు జలమయ్యాయి. పట్టణంలోని కాల్‌టెక్స్ ఏరియాలోని రోడ్డు నెంబర్ 7లో ఓ ఇంటి గోడకూలిపోయింది. ఆటో డ్రైవర్‌గా జీవనోపాధి సాగించే సతీష్ ఇంటి గోడ కూలిపోవడంతో ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మాజీ కౌన్సిలర్ రమేశ్‌తో పాటు రెవెన్యూసిబ్బంది పరిశీలించారు.

- ఐదు నెలలుగా ఎదురుచూపు
- ఆర్థిక ఇబ్బందుల్లో ఒకేషనల్ కాంట్రాక్టు అధ్యాపకులు
- 20 ఏళ్లుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సేవలు
- ఇప్పటికీ రెగ్యులర్ కాకపోవడంతో ఆవేదన



వేతన వేతలు

బెజ్జూరు, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోని ఒకేషనల్ కాంట్రాక్టు అధ్యాపకులకు ప్రభుత్వం ఐదు నెలలుగా వేతనాలు విడుదల చేయడం లేదు. దీంతో తాము తీవ్ర ఆర్థిక ఇబ్బదులు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జూనియర్ కళాశాలల్లో కాంట్రాక్టు పద్ధతిలో వృత్తి విద్యా కోర్సులు బోధించే అధ్యాపకులను మాత్రం ఇవేమీ అమలు కావడం లేదు. డెంగీ, టైఫాయిడ్ లాంటి జ్వరాల బారిన పడిన వారికి సెలవులు లేకపోవడంతో గౌరవ వేతనం కోల్పోవాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం జీవో 16 తీసుకవచ్చింది. జీవోను వర్తింపజేసి తెలంగాణ ఇంటర్ విద్యలో సుమారు మూడు వేల మందిని రెగ్యులర్ చేసింది. కానీ కేవలం ఒకేషనల్ కాంట్రాక్టు అధ్యాపకులు 411మందిని మంజూరైన పోస్టులు లేవన్న సాకుతో రెగ్యులర్ చేయలేదు. దీంతో 12జీవో ప్రకారం 184మందిని అప్పుడే రెగ్యులర్ చేశారు. ఇదే 12జీవో ప్రకారం ఇంకా మిగిలిన 179మంది రెగ్యులర్ కావడానికి అర్హులుగా ఉన్నారని ఇంటర్ విద్య అధికారులు కోర్టుకు తెలిపారు. అధికారులు మొదట 842ఒకేషనల్ అధ్యాపకుల పోస్టులు రాష్ట్రంలో ఉన్నాయని తెలిపిన అధికారులు ఆ తర్వాత కేవలం 613పోస్టులు మాత్రమే ఉన్నాయని పేర్కొని 411పోస్టులను రెగ్యులర్ చేయకుండా పక్కన పెట్టారు. తమను కూడా రెగ్యులర్ చేయాలని వీరు అప్పుడు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఇన్నేళ్లుగా ప్రభుత్వ కళాశాలల్లో సేవలందిస్తున్న తమకు కనీసం ఉద్యోగ భద్రత కూడా కరువైందని ఆవేదన చెందుతున్నారు.

• జిల్లాలోని 11 కళాశాలల్లో..

జిల్లాలో 11జూనియర్ కళాశాలల్లో 20 మంది కాంట్రాక్టు అధ్యాపకులు రెగ్యులర్ కాక అవస్థలు పడుతున్నారు. రాష్ట్రంలో రెగ్యులర్ కాని ఒకేషనల్ కాంట్రాక్టు అధ్యాపకులు 411మంది ఉన్నారు. కుమరం భీం ఆసిఫాబాద్ ఐతే తమతో పాటు పని చేసిన జనరల్ సబ్జెక్టుల అధ్యాపకులు రెగ్యులర్ అయి మంచి వేతనాలతో పాటు ఏటా 27సెలవులు పొందుతున్నారు. కాగా రెగ్యులర్ కాని ఒకేషనల్ అధ్యాపకులు అరకొర జీతాలతో అనారోగ్యానికి గురైన సమయంలో వేతనంలో కోతలు పడుతూ అర్ధాకలితో అలమటిస్తున్నారు. 2000సంవత్సరం నుంచి పని చేస్తున్నా రెగ్యులర్ కావడం లేదని, కొందరు అనారోగ్య కారణాలతో మృతి చెందారని చెబుతున్నారు. న్యాయస్థానంలో అధికారులు సరిగా స్పందించి ఉంటే ఇంకా 411మంది రెగ్యులర్ అయ్యేవారు. కేవలం మంజూరు పోస్టులు లేవని వీరిని పక్కన పెట్టడం సరికాదంటున్నారు. ఇది రాజ్యాంగంలోని సమానత్వపు హక్కును తెలిపే 14ఆర్టికల్ ఫలాలు అందరికి అందించాలన్న లక్ష్యానికి వ్యతిరేకమని కాంట్రాక్ట్ అధ్యాపకులు వాపోతున్నారు. ఆదాయం పన్ను శాఖలో సాంక్షన్ పోస్టులు లేవని కొందరిని రెగ్యులర్ చేయకుండా అడ్డుకోవ డం ఆర్టికల్ 14కు విరుద్ధమని ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమన్యాయం కల్పిస్తూ రెగ్యులర్ చేయాలని కోరుతున్నారు.

● అనారోగ్యం బారిన పడినా..

రాజ్యాంగంలోని ఆర్టికల్ 14ప్రకారం రెగ్యులర్ అధ్యాపకులు అన్ని రకాల సెలవులు పొందుతున్నా, కాంట్రాక్ట్ వారికి రెగ్యులర్ చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అసలే చాలీచాలని వేతనాలు...అవికూడా నెలనెలా అందక,అనారోగ్యానికి గురైనప్పుడు సెలవు దొరక్క పడరాని పాట్లు పడుతున్నారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల్లో జనరల్ అధ్యాపకులను రెగ్యులర్ చేసిన ప్రభుత్వం ఒకేషనల్ అధ్యాపకులను మాత్రం పక్కన పెట్టడంపై వారు ఆవేదన చెందు తున్నారు.

రెగ్యులర్ చేయాలి..



- మోతిలాల్‌నాయక్,
కాంట్రాక్టు ఒకేషనల్ లెక్చరర్,
కౌటాల

రాష్ట్ర ప్రభుత్వం పోస్టులు మంజూరు చేసిన కాంట్రాక్ట్ ఒకేషనల్ అధ్యాపకులను రెగ్యులర్ చేయాలి. మాకు మినిమం టైం స్కేల్ ఉద్యోగ బధ్రత ఇచ్చి ఆదుకోవాలి. 20ఏళ్ల నుండి పని చేస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. సరిగా జీతాలులేక కుటుంబ పోషణ భారంగా మారి ఆర్థికంగా అప్పులపాలవుతున్నాం. మనోవేదన కారణంగా కొంత మంది చనిపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలి.

ఘనంగా రాఖీ వేడుకలు



ఆసిఫాబాద్‌లో రాఖీ కడుతున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్‌రూరల్/కాగజ్‌నగర్/వాంకిడి/బెజ్జూరు/సిర్పూర్(టి)/పెంచికలపేట/కెరమెరి/కౌటాల/దహెగాం/తిర్యాణి/చింతలమానపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): అన్నాచెల్లెల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగను శనివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రతి కుటుంబంలో అక్కాచెల్లెళ్లు సోదరులకు రాఖీలు కట్టి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఇతర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి వచ్చే వారు ఇతర ప్రాంతాలకు వెళ్లే వారితో జిల్లా కేంద్రంలో సందడి నెలకొంది ఎమ్మెల్యే కోవ లక్ష్మి నివాసంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులకు ఎమ్మెల్యే రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సరస్వతీ, అలీబిన్ అహ్మద్, అన్సర్, సాజీద్, ఖాసీం, జునేద్, బలరాం, నిస్సార్, రవి, అశోక్, నారాయణ తదితరులు పాల్గొన్నారు. కాగా పండగ పూట ప్రయాణికులతో జిల్లా కేంద్రం కిక్కిరిసిపోయింది. అద్దె బస్సు డ్రైవర్లు తమ సమస్యలు పరిష్కరిం చాలంటూ రెండు గంటల పాటు నిరసన తెలపడంతో మరింత రద్దీ పెరిగింది. డిపో మేనేజర్ రాజశేఖర్ కల్పించకుని పండగపట నిరసన సరన విధానం కాదని సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో విధుల్లోకి వెళ్లారు. హైదరాబాద్‌కు ఒక సూపర్‌లగ్జరీతో పాటు మూడు ఎక్స్‌ప్రెస్‌లు నడుపుతున్నట్లు తెలిపారు. కాగజ్‌నగర్ పట్టణంలోని అశోక్ కాలనీకి చెందిన వ్యాపారి, ముస్లిం అయిన రాజీక్‌కు హిందూ సోదరీలు రాఖీలు కట్టి మతసామరస్యాన్ని చాటారు.

పద్మశాలి భవన్‌లో గాయత్రి హోమం

కాగజ్‌నగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలో శనివారం స్థానిక పద్మశాలి భవన్‌లో రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని గాయత్రి హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం జంజాలను మార్చుకున్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు సిందం చంద్రయ్య, సుదర్శన్, రాపెల్లి సదానందం, నాగేశ్వర్‌రావు, వెంకన్న, మల్లయ్య, శంకర్, కనకయ్య, మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో ఎమ్మెల్యే దంపతుల మొక్కులు



ఆలయం వద్ద ఎమ్మెల్యే హరీష్‌బాబు దంపతులు

కాగజ్‌నగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానంలో ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు దంపతులు శనివారం మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతిలో పూజలు నిర్వహించారు. అనంతరం వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

ఎరువుల పంపిణీ కూపన్ల బాధ్యత సహకార సంఘాలకు అప్పగించాలి

కాగజ్‌నగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఎరువుల పంపిణీ కూపన్ల బాధ్యత సహకార సంఘాలకు అప్పగించాలని కాగజ్‌నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఉమా మహేశ్వర్‌రావు అన్నారు. స్థానికంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎరువుల పంపిణీ కూపన్ల పంపిణీ సహకార సంఘాలకు అప్పగించాలన్నారు. వ్యవసాయాధికారులు అజమాయిషీ చెలాయించడం సరికాదని తెలిపారు. సమావేశంలో సభ్యులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య

సిర్పూర్(యు), ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పంగిడి పంచాయతీలో గల పవర్‌గూడకు చెందిన ఆత్రం పగ్గుబాయి(21) అనే యువతి శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. గ్రామానికి చెందిన టేకం శ్రీనివాస్ అనే యువకుడు ప్రేమ పేరుతో మోసం చేయడంతో మనస్తాపం చెంది పగ్గుబాయి ఆత్మ హత్యకు పాల్పడిందని చెప్పారు. పగ్గుబాయి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

అటవీ భూమిని అక్రమిస్తే చర్యలు



మాట్లాడుతున్న ఎఫ్‌డీవో సుశాంత్

కాగజ్‌నగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ అటవీ డివిజన్‌లలో పరిధిలో పెద్ద మొత్తంలో అటవీ భూమిని అక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని ఎఫ్‌డీవో సుశాంత్ అన్నారు. స్థానికంగా శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వన్యప్రాణులను కాపాడుకోవాలంటే అడవిని రక్షించుకోవాల్సిందేనని అన్నారు. ఖర్జెల్లి అటవీ ప్రాంతంలో గిరిజనేతులు ఒక్కొక్కరికి 20 నుంచి 30 ఎకరాల మేర కబ్జాలో పెట్టుకొని వ్యవసాయం చేస్తున్నట్టు తెలిపారు. వీరికి వాస్తవంగా రెవిన్యూ పట్టా భూములున్నప్పటికీ కూడా అటవీ భూములను కబ్జా చేశారని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా భూములను కబ్జా చేసి సాగు చేస్తున్నట్టు తెలిపారు. ఇలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో ఎఫ్ఆర్‌వో కర్జెల్లి సుభాష్ పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న యువజన కాంగ్రెస్ నాయకులు

కాగజ్‌నగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలో శనివారం యువజన కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బుర్స వెంకటేష్, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు యూసుఫ్ ఖాన్, తరుణ్, మధుకర్, శ్రీకాంత్, అఖిల్, మహేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల సంస్కృతిని భావితరాలకు అందించాలి



ఆసిఫాబాద్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి



జోడేఘాట్‌లో నివాళులు అర్పిస్తున్న నాయకులు

ఆసిఫాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్స వాన్ని పురస్కరించుకుని శనివారం పట్టణంలోని నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు పట్టణంలో గిరిజన సంప్ర దాయ రీతిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కొట్నాక విజయ్ కుమార్, పోచయ్య, కోవ విజయ్‌కుమార్, అరిగెల నాగేశ్వర్‌రావు, సరస్వతీ తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి (ఆంధ్రజ్యోతి): భీం ఆశయ సాధనకు కృషి చేద్దామని టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు సుగుణక్క అన్నారు. జోడేఘాట్‌లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎంపీ సోయం బాబురావుతో కలసి మాట్లాడారు. మండలంలోని జోడేఘా ట్‌లో భీం విగ్రహానికి, భీం సమాధి వద్ద ఆదివాసీ నాయకులు నివాళులు అర్పించారు.

జైనూర్,(ఆంధ్రజ్యోతి): జైనూర్‌లో మార్కెట్ కమిటీ చైర్మ న్ కుడిమెత విశ్వనాథ్‌రావ్, మండల సహకార చైర్మన్ కొడప హన్నుపటేల్‌లు కుమ రంభీం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రంతో పాటు మారుమూల గ్రామాల్లో ఆదివాసీలు జెండా ఎగుర వేశారు.

లింగాపూర్/సిర్పూర్(యు), (ఆంధ్రజ్యోతి): లింగాపూర్, సిర్పూర్ (యు) మండలా ల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆదివాసీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం మండల కేంద్రాలకు తరలివచ్చారు. జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్, సీఐ రమేశ్ మా ట్లాడుతూ ఆదివాసీ హక్కులకోసం నాయకులు నిరంతరం పాటుపడాలని కోరారు,

తిర్యాణి, (ఆంధ్రజ్యోతి): మండలంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో కుమరం భీం చౌక్‌లోని భీం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో ఆసిఫాబాద్‌లో నిర్వహించే ర్యాలీ, మహాసభకు తరలి వెళ్లారు. కార్యక్రమంలో నాయకులు మోతిరాం, గుణవంతరావు, నర్సింగ్‌రావు, అర్జు పాల్గొన్నారు.

పెంచికలపేట, (ఆంధ్రజ్యోతి): మంలంలోని ఆయా గ్రామాల్లో డప్పు చప్పుళ్లు, నృత్యాలు చేస్తూ ఆదివాసీల వేషధారణల్లో ర్యాలీ నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠ శాల ఆవరణలో ఉన్న కుమరం భీం విగ్రహానికి ఆదివాసీ నాయకులు గోపాల్ ఆధ్వ ర్యంలో పూల మాల వేసి నివాళులు అర్పించారు.

కౌటాల, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఆదివాసీ నాయకులు కుమరం భీం విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రధాన రహదారి గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బాపు, రాజు, ప్రభాకర్, తిరుపతి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

చింతలమానేపల్లి, (ఆంధ్రజ్యోతి): మండలంలో ఆదివాసీలు ఆయా గ్రామాల్లో ర్యాలీ న్విహించారు. డప్పు చప్పుళ్ళు, నృత్యాలు చేస్తూ ఆదివాసీల వేషధారణల్లో ర్యాలీ నిర్వహించడం ఆకట్టుకుంది. ఆయా గ్రామాల్లో ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల నాయకులు, గిరిజనులు ర్యాలీ నిర్వహించారు. బస్టాండు ఏరియాలోని కుమరం భీం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భీమన్న జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కొలావార్ సేవా సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు వెంకటేష్, గౌరవ అధ్యక్షుడు టేకం భీమయ్య, ఎస్సై చంద్రశేఖర్, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.



సిర్పూర్(టి)లో భీం విగ్రహానికి పూల మాల వేస్తున్న ఆదివాసీలు



జైనూర్‌లో కుమరంభీం విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు



చింతలమానేపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

ఆదివాసీల సమస్యలు పరిష్కరించాలి

కాగజ్‌నగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీల సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు అధికారులు, నాయకులు చర్యలు తీసుకోవాలని టీఏజీఎస్ జిల్లా అధ్యక్షుడు నెర్పల్లి ఆశోక్ అన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీ దినోత్సవాలు జరుపుకోవడం కాదని, వారి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ మేరకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 1994వ సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి ప్రకటించినప్పటికీ అనేక దేశాలు అధికారికంగా ఇంకా ఈ వేడుకలు జరుపడం లేదని తెలిపారు. కార్యక మంలో ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీకానంద్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక యజ్ఞోపవీత ధారణ



యజ్ఞోపవీత ధారణ స్వీకరిస్తున్న భక్తులు

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): శ్రావణ జంధ్యాల పౌర్ణమిని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ హనుమాన్ ఆలయం, బ్రహ్మణవాడ కేశవనాథ స్వామి ఆలయంలో భక్తులు సామూహిక యజ్ఞోపవీత. ధారణ చేపట్టారు. ఈ సందర్భంగా అర్చకులు శిరీష్ శర్మ, నరేష్ శర్మల ఆధ్వర్యంలో గణపతిపూజ, కలశ గణపతిపూజ, అమ్మవారి అభిషేకం, సామూహి క యజ్ఞోపవీతధారణ చేశారు. అనంతరం తీర్థప్రసాద వితరణ చేపట్టారు. ఆలయ ప్రాం గణంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. జంధ్యాల పౌర్ణమిని పుర స్కరించుకుని సందీప్‌నగర్ శివాలయం, మార్కండేయ ఆలయంలో యజ్ఞోపవీతధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్ (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ హను మాన్ ఆలయంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకుని శనివారం వంద మంది హనుమాన్ భక్తులు ఏకాదశ దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్చకులు ఒజ్జల శిరీష్ శర్మ స్వామి వారికి గణపతిపూజ, నవగ్రహ పూజ, స్వామి వారికి అభిషేకం, అష్టోత్తర శతనామావళి, మాలధారణ చేయంచారు. దీక్షా సమయంలో పాటించాల్సిన నియమాలను అర్చకులు స్వాములకు వివరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు వివేక్, శ్రీనివాస్, మధు, తేజ, నారాయణమూర్తి, సుధాకర్, గణపతి, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

దస్నాపూర్ కాలనీలో కొండచిలువ

పట్టుకుని అడవిలో వదిలిన అధికారులు

ఆసిఫాబాద్‌రూరల్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని దస్నాపూర్ కాలనీలో శుక్రవారం కొండ చిలువ కనిపించడంతో అటవీ శాఖ జిల్లా అధికారి నీరజ్‌కుమార్ ఆదేశాల మేరకు అటవీ అధికారులు పట్టుకుని అడవిలో వదిలి పెట్టారు. కొండ చిలువ కాలనీలోకి వచ్చినట్లు సమాచారం అందుకున్న అటవీ అధికారులు, సిబ్బంది అప్రమత్తమై గంట పాటు శ్రమించిపట్టుకుని సంచిలో బంధించారు. అనంతరం అటవీ ప్రాతంలోకి తీసుకు వెళ్లి వదిలి పెట్టారు. కార్యక్రమంలో సీసీ ఇస్తాక్, బీట్ అధికారులు కిశోర్, వెంకటేష్, మారుతి, వెంకటేష్‌లు పాల్గొన్నారు.

కుమరం భీం ప్రాజెక్టు కాలువకు గండి



గండి పడిన కుమరం భీం ప్రాజెక్టు కాలువ

వాంకిడి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): వాంకిడి మండలంలోని చిన్న వాంకిడి గ్రామ సమీపంలో కుమరం భీం ప్రాజెక్టు కాలువకు గండి పడింది. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు కాలువపై నిర్మిచిన వంతెన వద్ద గండిపడి మట్టి కూలిపోయి పెద్ద గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. దీంతో కాలువ ద్వారా వచ్చే ప్రాజెక్టులోని నీరు వృధాగా పోతున్నాయి. సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.